Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143




Editor : Dama Vijaya Kumar | Volume : 6 | issue: 341 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :341 | శుక్రవారం 12 డిసెంబర్ 2025 | వెల : 3 | ే ఎజీలు : 4



## ఏపీలో హస్త కళలకు మరింత ప్రోత్సాహం

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

ఈ నెల 13న అవార్డు గ్రహీతలకు శ్రీకాళహస్తిలో సన్మానం

100 మంది హస్త కళాకారులకు టూల్ కిట్ల పంపిణీ

ఒక్కో టూల్ కిట్ విలువ రూ.10 వేలు :

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో హస్త కళలకు మరింత ప్రోత్సాహమందివ్వనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా రెండ్రోజుల కిందట ఢిల్లీలో భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ 2023, 2024కు సంవత్సరాలకు సంబంధించి ప్రకటించిన అవార్డుల్లో ఏపీకి చెందిన అయిదుగురు హస్త కళాకారులు అవార్డులు అందుకోవడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఈ అవార్డులు ఏపీకి వరించాయన్నారు. ఈ మేరకు గురువారం ఆమె - మిగతా3లో

## రాజధాని అమరావతిలో

# కీలక ప్రాజెక్టులు


లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

మున్సిపాలిటీల్లో తాగునీటి ప్రాజెక్టుల కోసం రూ. 9,500 కోట్లు

26 సంస్థల ఏర్పాటుకు సంబంధించి రూ.20,444 కోట్ల పెట్టుబడులకు పచ్చజెండా

కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి






**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాజధాని అమరావతిలో కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్‌తో కలిసి సమాచార శాఖ మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 - మిగతా3లో

## ఏపీలో చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం

# మంచి పరిణామం



పెట్టుబడులు ఎక్కువగా ఏపీ వైపు వెళ్తున్నాయంటే అభివృద్ధికి సంకేతం

వైఎస్సార్‌సీపీ విమర్శలపై బీజేపీ నేతలూ స్పందించాలి

ఏపీలో బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ సూచన

తెలంగాణాలో ప్రతిపక్ష పార్టీ పాత్ర కూడా పోషించడం లేదు

**ఢిల్లీ**

ఏపీలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం మంచి పరిణామమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై కూడా మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. గురువారం ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాల భాజపా ఎంపీలకు ప్రధాని అల్పాహార విందు ఇచ్చారు. 15 మంది ఎంపీలతో సుమారు అరగంటపాటు ఆయన మాట్లాడారు. పెట్టుబడులు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వైపు వెళుతున్నాయని.. ఇది చాలా మంచి అభివద్ధి అని మోదీ కితాబిచ్చినట్లు సమాచారం. వైకాపా అధ్యక్షుడు జగన్, ఆయన పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలకు భాజపా కూడా దీటుగా కౌంటర్ ఇవ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం లేదు. మంచి టీమ్‌ని పెట్టుకుని సమర్థంగా ఎదుర్కోవడానికి సమస్యేంటి? రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరగడానికి మంచి అవకాశం ఉన్నా దాన్ని ఉపయోగించుకోవడంలో విఫలమవుతున్నారు అని మోదీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.



## పల్లెల్లో రోడ్లకు మహర్దశ..

# అది మీ చలువే!

### నిధులు మంజూరు చేసిన పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రులు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు పలువురు మంత్రులు ధన్యవాదాలు తెలిపారు. గురువారం క్యాబినెట్ భేటీ ప్రారంభానికి ముందు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మంత్రులు కలిసి తమ నియోజకవర్గ గ్రామాల్లోని రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రోడ్లతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారని... ఆ రోడ్లు ఇప్పుడు బాగుపడతాయని, ప్రజల తరపున తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామని డిప్యూటీ సీఎంకు మంత్రులు తెలిపారు. పవన్ కళ్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో మంత్రులు పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎస్. సవిత, డి వి బి స్వామి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, - మిగతా3లో



## ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యత పెంచేందుకు చర్యలు

- రూ.50 వేల కోట్ల బాండ్లు కొనుగోలు చేసిన ఆర్బీఐ
- తొలి విడతగా రూ. 50,000 కోట్ల ప్రభుత్వ బాండ్ల కొనుగోలు
- మొత్తం రూ. లక్ష కోట్ల నగదును వ్యవస్థలోకి పంపనున్న ఆర్బీఐ
- బ్యాంకులకు తగినంత నగదు అందిస్తామని ఆర్బీఐ గవర్నర్ హామీ



## అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు

- ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చ సమయంలో అమిత్ షా ఆందోళనగా, ఒత్తిడికి గురైనట్లు కనిపించారని
- ఆయన చేతులు వణుకుతున్నాయి. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు.
- సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరు
- ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

## రూ.1.40 లక్షల కోట్లు ఆదా!



- ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకంపై కొందరు ఆందోళనల చెందుతున్నారు
- కానీ ఇథనాల్ కలిపిన పెట్రోల్ ఉపయోగించే కార్లపై ఎటువంటి ప్రతికూల ప్రభావం కనిపించలేదు
- ఇప్పటికే.. దీనికి సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించాం

## అలా అయితే వంటింటి ఆయుధాలతో సిద్ధంగా ఉండండి

- మహిళలకు మమతా బెనర్జీ పిలుపు
- ఎస్ఐఆర్ పేరుతో పేర్లు తొలగిస్తే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను లాక్కుంటారని హెచ్చరిక
- ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి బెదిరిస్తారన్న మమతా బెనర్జీ



# క్రీడా దుస్తుల పంపిణీ






**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం దండికుప్పం గ్రామంలోని ఉన్న జెడ్‌పీ హెచ్‌ఎస్ పాఠశాలలో ఇటీవల ఒక సందర్భంగా గ్రేస్ మరియా చారిటబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతులు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 30 బాలబాలికలకు నూతన క్రీడా దుస్తులు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజి జేసు మేరీ విలువైన సందేశం ఇచ్చారు. చదువు మరియు క్రీడల పట్ల విద్యార్థుల ఆదరణ ఎంతో అవసరం గాను, క్రీడలు ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఆమె వివరించగా, విద్యార్థులు వీటితో పాటు మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందనమ్మ మరియు పాఠశాల సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉత్సహపరుస్తూ, ఈ వినూత్న ప్రయోజనం విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గ్రేస్ మరియా ట్రస్ట్ యొక్క సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. విద్య, క్రీడల సంయోగం ద్వారా విద్యార్థులు వెలుగు నేతలుగా ఎదగాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

### డిగ్రీ నాల్గవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో

## కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:**



ఎస్.వి. యూనివర్శిటీ విడుదల చేసిన నాల్గవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్ పర్సన్ శాంతానాగరాజ్ తెలిపారు. బీకాం, సిసిఎ)లో ఎం. నమిత - 9.32 పాయింట్స్, ఎం.డి. - 620222-9.28, జోహోఅస్, బిసిఎ, జెఓజెఎం. 5009-918 పాయింట్స్, ఆర్.ప్పు - 8.72 పాయింట్స్, బిబిఎలో సి.వేనులత -9.07 పాయింట్స్, ఆర్.దేవవర్శిని - 8.95 పాయింట్స్, బిఎస్సి(సిహెచ్‌ఈ)లోఎల్. గీతిక - 8.81 పాయింట్స్, ఆర్.పావని - 8.64 పాయింట్స్, బిఎస్సి (సి ఎస్) లో సంతోష్ - 8.26 పాయింట్స్, జె. భరత్ -8.11 పాయింట్స్ మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. అదే విధంగా కాస్ట్ అండ్ మేనేజ్ మెంట్‌లో ఇద్దరు విద్యార్థులు 10కి 10 పాయింట్స్ సాధించారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ శాంతానాగరాజ్, వైస్ చైర్మన్ సాగర్‌రాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విజిలాపురం, కుప్పం గురుకులాలను సందర్శించిన

## ఏపీఎన్డబ్ల్యూఆర్ఐ కార్యదర్శి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:**
ఏపీఎన్డబ్ల్యూఆర్ఐ సొసైటీ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్ ఐఎఎస్ డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం (బాయ్స్), విజిలాపురంను సందర్శించి నిర్మాణ పనులు, హాస్టల్ సదుపాయాలు, పాఠశాల మాలిక వసతులను సమీక్షించారు. పనులు నాణ్యతతో సమయపాలనతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తరువాత ఆయన ఏపీఎస్ డబ్ల్యూఆర్ఎస్ (గర్ల్స్), పరమసముద్రం కుప్పంను సందర్శించి ఐఐటీ - జెఇఇ విద్యార్థినులతో సమావేశమయ్యారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి క్రమశిక్షణ, కష్టపాటు, నిరంతర సాధన అవసరమని సూచించి వారిని ప్రోత్సహించారు. సొసైటీ అందిస్తున్న కోచింగ్ సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించేందుకు సొసైటీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యదర్శి సందర్శనతో విద్యార్థినులు ఎంతో ఉత్సాహం, ప్రేరణ పొందారు. ఈ సందర్శనలలో టి. పద్మజ, జిల్లా కోఆర్డినేటర్, ఏపీఎస్డబ్ల్యూఆర్ఐ సొసైటీ, చిత్తూరు పాల్గొని ఏర్పాట్లను సమన్వయం చేశారు.



# వ్యాపారాల్లో తీవ్ర మాంద్యం..

## దుకాణదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పెరుగుతున్న ఆందోళన

**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, డిసెంబర్11:**
పెనుమూరు మండలంలో వాణిజ్య రంగం గణనీయంగా మందగించింది. చిన్నా, పెద్దా దుకాణాలు నడుపుకుంటూ జీవనో పాధి చూసే అనేక మంది వ్యాపారులు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఒత్తిడికి గురవు తున్నారు. స్థానిక సమాచారం ప్రకారం?3 లక్షల నుంచి ?30 లక్షల వరకు పెట్టు బడి పెట్టి దుకాణాలు ప్రారంభించిన అనేకషాప్ యజమానులకు రోజుకు ?5,000 కూడా తిరగని పరిస్థితినెలకొంది. అమ్మకాలు బాగా పడిపోవడంతో అద్దె, విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతాలు వంటి నెలవారీ ఖర్చులను నిర్వహించడం కష్ట సాధ్యమైపోయింది. వ్యాపారం జరగకపో వడంతో అనేక మంది బ్యాంకులు రుణాలను కొంత సడలింపుతో ఇవ్వాలి, లోన్లు ఇచ్చి కొంత సమయం ఇచ్చినా తమ వ్యాపారాలు




నిలబడతాయని చెబుతున్నారు. ప్రస్తుతం రుణభారం భారీగా పెరగడం వల్ల దుకాణదారులు తీవ్రఆందోళనలో ఉన్నారు. ఇదిలా ఉంటే, పెనుమూరు మరియు పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ పూర్తిగా నిస్సత్తువకు గురైంది. కొనుగోలు%-%అమ్మకాల లావాదేవీలు దాదాపు నిలిచిపోయాయి. కొనుగోలుదారులు ముందుకు రాకపోవ డంతో అనేక డీలర్లు, ఏజెంట్లు కూడా భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు.

వ్యాపారులు చెబుతున్న ముఖ్య కారణాలు:

**మార్కెట్ రద్దీ గణనీయంగా తగ్గడం**

**నగదు చలామణి తగ్గిపోవడం**

**పెట్టుబడులు ఆగిపోవడం**

ప్రజల్లో కొనుగోలు ఉత్సాహం తగ్గడం ఈ పరిస్థితులన్నీ కలసి పెనుమూరు మండల వ్యాపార రంగాన్ని తీవ్ర మాంద్యంలోకి నెట్టాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరికొన్ని దుకాణాలు మూతపడే అవకాశం ఉందని స్థానిక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### పెనుమూరు జడ్పీ హై స్కూల్‌లో విద్యార్థులకు

## ఉచిత సైకిళ్ల పంపిణీ



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, డిసెంబర్11:**
జీడీనెల్లూరు ఎమ్మెల్యే థామస్ ఆధ్వర్యంలో పెనుమూరు జడ్పీ హై స్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా 10 సైకిళ్లను పంపిణీ చేశారు. విశ్రాంత ఎంఈ ఓ వరలక్ష్మి తన సొంత నిధులతో ఈ సైకిళ్లను అందించడంలో ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని చెప్పారు. తరువాత సి.హెచ్.సి ఆసుపత్రిలో వెదురుకుప్పం మండలానికి చెందిన ప్రసాద్ ఒక ఏసీ,50 కుర్చీలను అందజేశారు. ఎమ్మెల్యే థామస్ పిలుపు మేరకు సమాజ సేవలో భాగంగా తన వంతు సాయం చేసినట్లు ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రుద్రయ్య నాయుడు, చిరంజీవి, భాస్కర్, గుర్రప్ప నాయుడు ప్రసాద్, డాక్టర్ శ్రీధర్, ఎంపీడీఓ నిలకంటే శ్వర్ రెడ్డి, ఏఈ తులసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### బి.ఆర్.డి ఆసుపత్రిలో

## మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స వైద్య సేవలు





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:**
కుప్పం పట్టణంలోని బి.ఆర్.డి ఆసుపత్రిలో డా.బిఆర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో 55 సంవత్సరాల వెంకటేష్,75 సంవత్స రాల చంద్రిక లకు ఒకే రోజులో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశామని వైద్యులు తెలిపారు. జాయింట్ రీప్లేసెమెంట్ సర్జన్స్ డా.రఫీక్, డా.సతీష్, డా.లోకేష్ గౌడ ఈ సర్జరీలో పాల్గొన్నారని తెలిపారు.ప్రస్తుతం రోగులు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. కుప్పం పట్టణంలో అతి తక్కువ ధరకే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను అందిస్తున్నట్లు డా.బి.ఆర్ సురేష్ బాబు మీడియా సమావేశంలో తెలిపారు. ఓటి టెక్నీషియన్స్ ధనశేఖర్,చంద్ర,కార్తీక్,దివాకర్,రోహిత్ పాల్గొన్నారు.

### మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమ్మూర్తిని

## మర్యాద పూర్వకంగా కలిసిన హరి ప్రసాద్



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:**
అన్నమయ్యజిల్లా పీలేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి కూటమి నాయకులు కార్యకర్తలు రాష్ట్ర హస్తకళ డెవలప్మెంట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్,కు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు ఐక్యమత్యంతో కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజవర్గ ఇన్చార్జ్ బెజవాడ దినేష్ జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, పార్టీ మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ, పురుషోత్తంరెడ్డి, గజేంద్ర, ధనసేకర, మహేష్, విగ్నేష్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

చదవండి.. చదివించండి
చిత్తూరు ఎక్స్‌ప్రెస్

## పంచాయతీ విభజన కోసం గ్రామసభ



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:**
ఎస్ ఆర్ పురం మండలం వివి పురం పంచాయతీలోని ఆరిమాకులపల్లె, ఆరిమాకుల పల్లె హరిజనవాడ, గంగమ్మ గుడి, వడ్డిండ్లు చెకూరువారిఇండ్లు,పైనేని వారి ఇండ్లు అంకనపల్లి(ఎస్ ఎస్ ఆర్ పురం)అంకనపల్లి ఆదిఆంధ్ర వాడ, అంకనపల్లి హరిజనవాడ, గ్రామస్తులు వివిపురం పంచాయతీ నుంచి తమ గ్రామాలను వేరు పరిచి ఆరిమాకుల పల్లె పంచాయతీగా ఏర్పాటు, చేయాలని గతంలో అర్జీ సమర్పించారు. ఈ మేరకు గురువారం సంబంధిత అధికారులు గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పంచాయతీ విభజనకు అభిప్రాయం తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఆర్ పురం మండలం డిప్యూటీ ఎంపీడీవో జి నాగరత్నమ్మ, పంచాయతీ సెక్రెటరీ సిబాలరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు సుబ్రమణ్యంనాయుడు, దామునాయుడు, విజయేంద్ర నాయుడు, ఏయాతి నాయుడు, హిమగిరి నాయుడు, పైనేని మురళి, సుబ్రహ్మణ్యం బోయుడు, మురళి, సురేష్, ఢిల్లీ తదితర గ్రామస్తులు పాల్గొని పంచాయితీ విభజనకు ఏకాభిప్రాయం తెలియజేయడం జరిగింది.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరికి గాయాలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:**
రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు తీవ్ర గాయాల పాలైన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకుంది సంత గేటు వీధి నుంచి ఆమిని గుంటకు వెళ్లే మార్గంలో కందికుంట కట్టపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సోమల మండలం ఎర్ర నాగులపల్లికి చెందిన రామ్మోహన్ 49కు కాలు విరిగిపోగా మరో స్కూటర్ రిస్టు పులికోన వంక సురేంద్రకు స్వల్ప గాయా లయ్యాయి, గాయపడ్డ వారిద్దరిని 108 సేవల ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ రామ్మోహన్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## చిట్టిరెడ్డిపల్లిలో గర్భకోస చికిత్స శిబిరం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్ డిసెంబర్11:**
చౌడేపల్లి పరిధిలోని చిట్టిరెడ్డిపల్లిలో గురువారం పశువులకు గర్భకోస చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు.రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం నందు పశువుల ఆరోగ్య తనిఖీలు ఆధునిక శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన అలాగే లింగ స్టోరేజ్ వినియోగంపై రైతులకు మార్గదర్శనం ఇవ్వడం వంటివి నిర్వహించారు. ఈ సందర్భంగా పుంగనూరు సహాయ సంచాలకులు మనోహర్ రైతులకు ఏడాదికి ఒక దూడ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. లింగ స్టోరేజ్ సెవన్ రూ 150 లకే ప్రభుత్వం రైతులకు అవకాశం కల్పించిందని దీని ద్వారా 95% లేగా ఆడదోడలు మాత్రమే పుట్టే అవకాశం ఉంది అని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, అలాగే దూడల్లో నటల నివారణ మందు ప్రాముఖ్యతను వివరించారు, ఉచితంగా నట్టాల నివారణ మందును తాగించడం జరిగింది. పశువుల్లో బాహ్య పరాన జీవుల నిర్మూలనకు బ్యూ టాక్స్ స్ప్రే చేయడం జరిగింది అనంతరం గర్భకోశ పరీక్షలు పశువుల్లో చేసే ఉచితంగా మినరల్ మిక్చర్ ప్యాకెట్లను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి పవన్ కుమార్, అనూష, గోవర్ధన్, రెడ్డి,ప్రసాద్, సురేంద్ర, పాడి రైతులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# తిరుమలలో మరో భారీ స్కాం



**తిరుమల :** కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రం.. భక్తిభావానికి, పవిత్రతకు నిలువుటద్దం. కానీ, ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్న కుంభకోణాలు శ్రీవారి సన్నిధిలో అపవిత్రతను, అక్రమాలను కళ్లకు కడుతున్నాయి. లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి మరువక ముందే, ఇప్పుడు మరో భారీ మోసం బయటపడటం భక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దాతలు, విశిష్ట వ్యక్తులకు బహూకరించే పట్టు శాలువాల కొనుగోలులో పదేళ్లుగా సాగుతున్న అక్రమాలు టీటీడీ పాలనా వ్యవస్థలోని డొల్లతనాన్ని బయటపెట్టాయి. పట్టు పేరుతో పాలిస్టర్ వస్త్రాలను అంటగడుతూ సాగిన ఈ దందా.. తిరుమలలో వేళ్లూనుకున్న అవినీతికి నిదర్శనంగా నిలుస్తోంది. శ్రీవారి దర్శనానికి వచ్చే ప్రముఖులకు, ఆలయానికి విరాళాలు అందించే దాతలకు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి పట్టు శాలువాతో సత్కరించడం తిరుమలలో సంప్రదాయం. ఈ క్రతువులో వాడే శాలువా సాక్షాత్తు శ్రీవారి ఆశీస్సుగా భావిస్తారు. నిబంధనల ప్రకారం, ఈ శాలువాలు స్వచ్ఛమైన మల్బరీ పట్టుతో, నిర్దేశిత బరువు, కొలతలతో ఉండాలి. వాటిపై 'ఓం నమో వేంకటేశాయ' అనే అక్షరాలతో పాటు శంకు, చక్ర నామాలు ఉండాలి. అయితే, ఇటీవల టీటీడీ బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీల్లోగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2015 నుంచి టెండర్ దక్కించుకుని శాలువాలు సరఫరా చేస్తున్న నగరికి చెందిన 'వీఆర్ఎస్ ఎక్స్‌పోర్ట్' అనే సంస్థ, పదేళ్లుగా టీటీడీని, భక్తులను మోసం చేస్తోందని తేలింది. స్వచ్ఛమైన పట్టుకు బదులుగా 100 శాతం పాలిస్టర్ దారంతో తయారైన నాసిరకం శాలువాలను ఆ సంస్థ సరఫరా చేస్తోంది. ఈ కుంభకోణంలో ఆర్థిక అవకతవకలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బయట మార్కెట్లో కేవలం రూ. 350 నుంచి రూ. 400 విలువ చేసే పాలిస్టర్ శాలువాలను, సదరు సంస్థ టీటీడీకి ఏకంగా రూ. 1,389 లకు విక్రయిస్తోంది. అంటే ఒక్కో శాలువాపై దాదాపు రూ. 1000కి పైగా అదనంగా వసూలు చేస్తూ, ఏటా కోట్ల రూపాయల ధనాన్ని కొల్లగొట్టింది. పదేళ్ల కాలంలో లక్షలాది శాలువాలు కొనుగోలు చేసిన టీటీడీ, ఈ మోసం కారణంగా ఎంత భారీ మొత్తంలో నష్టపోయిందో ఊహించవచ్చు. ఇది కేవలం వ్యాపార మోసం కాదు, దేవుడి సొమ్మును అప్పనంగా దోచుకోవడమే. ఈ కుంభకోణం కేవలం ఒక కాంట్రాక్టర్ చేసిన మోసం మాత్రమే కాదు, టీటీడీ అధికారుల నిర్లక్ష్యానికి, పర్యవేక్షణా లోపానికి అద్దం పడుతోంది. ఒక పట్టు వస్త్రాన్ని చేతితో తాకితే అది పాలిస్టరా లేదా అసలైన పట్టా అనేది సాధారణ నేత కార్మికుడికి కూడా అర్థమవుతుంది. అలాంటిది, పదేళ్లుగా టీటీడీ అధికారులు, సిబ్బంది ఈ వ్యత్యాసాన్ని ఎందుకు గుర్తించలేకపోయారు? గతంలో కాంచీపురంలోని ల్యాబ్‌లో జరిగిన పరీక్షల్లో ఈ శాలువాలు నాణ్యమైనవేనని రిపోర్టులు వచ్చాయి. కానీ, ఇప్పుడు బెంగళూరు, ధర్మవరం సెంట్రల్ సిల్క్ బోర్డ్ ల్యాబ్‌లలో పరీక్షిస్తే అవి పాలిస్టర్ అని తేలింది. దీన్ని బట్టి, గతంలో ల్యాబ్ టెస్టుల సమయంలో నమూనాలను మార్చేశారా? లేక ల్యాబ్ అధికారులతోనే కుమ్మక్కయ్యారా? అనే అనుమానాలు బలపడుతున్నాయి. తిరుమలలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు సాధారణ భక్తుల్లో అభద్రతా భావాన్ని కలిగిస్తున్నాయి. పవిత్రమైన లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యిని వాడారన్న ఆరోపణలు హిందూ సమాజాన్ని కుదిపేసాయి. శ్రీవారి హుండీని లెక్కించే పరకామణిలో సిబ్బందే డబ్బులు చోరీ చేస్తూ పట్టుబడటం భద్రతా వైఫల్యాన్ని ఎత్తిచూపింది. ఇప్పుడు దాతలను గౌరవించే శాలువాల విషయంలోనూ మోసం జరగడం వ్యవస్థలో లోతుగా పాతుకుపోయిన అవినీతిని సూచిస్తోంది. ఈ వరుస ఘటనలు చూస్తుంటే.. తిరుమల పాలనా యంత్రాంగం పవిత్రత కంటే వ్యాపారానికి, అవినీతికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రస్తుత టీటీడీ పాలకమండలి, ఏసీబీ విచారణకు కోరడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే, ఇది కేవలం విచారణకే పరిమితం కాకూడదు. పదేళ్లుగా సాగిన ఈ దందా వెనుక ఉన్న కాంట్రాక్టర్లతో పాటు, వారికి సహకరించిన అధికారులను, సిబ్బందిని గుర్తించి కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. శ్రీవారి ఆలయం కేవలం ఒక ఆదాయ వనరు కాదు, కోట్లాది మంది భావోద్వేగాలకు, విశ్వాసానికి సంబంధించిన కేంద్రం. పరిపాలనలో పారదర్శకత, కొనుగోళ్లలో జవాబుదారీతనం ఉంటేనే తిరుమల పవిత్రత పరిరక్షించబడుతుంది. లేదంటే, ఇలాంటి కుంభకోణాలు పునరావృతమై, కలియుగ దైవం సన్నిధిపై భక్తులకు ఉన్న అచంచల విశ్వాసం సడలే ప్రమాదం ఉంది. తక్షణమే టీటీడీలో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 37 మందిలో మార్పు కనిపించడం లేదా



**గుంటూరు :** తెలుగుదేశం పార్టీకి చెందిన 37 మంది ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని పార్టీ అధినేత చంద్రబాబుకు నివేదిక అందింది. బ్యాక్ ఎండ్ టీం ఇచ్చిన నివేదిక మేరకు రాష్ట్రంలో 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇప్పటి వరకూ ఏమాత్రం మెరుగుపడలేదని నివేదిక ఇచ్చింది. అయితే ఇది వారికి ఫైనల్ కాల్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్లు తెలిసింది. గత కొన్నాళ్లుగా అందుతున్న నివేదికలను అనుసరించి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరును మెరుగుపర్చుకోవాలని పదే పదే చెబుతున్నారు. ప్రజల్లోనే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెబుతున్నారు. అయినా పెద్దగా ఎమ్మెల్యేలు లెక్కచేయని పరిస్థితి ఉందని ఈ లెక్కలు చెబుతున్నాయి. ప్రతి నెల సాక్షాత్తూ చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పింఛను పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పినప్పటికీ కొందరు ఎమ్మెల్యేలు దూరంగా ఉంటున్నారు. అలాగే సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలను కూడా స్వయంగా ఎమ్మెల్యేలు చేయాలని చెప్పినా లైట్ తీసుకుంటున్నారు. అనేకసార్లు చంద్రబాబు వారికి క్లాస్ లు పీకారు. అయితే గుంపులో గోవిందా అన్నట్లుగా వారు తమను కాదులే అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు కూడా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఎమ్మెల్యేల పనితీరును మెరుగుపర్చుకోకపోవడం పై ఒక వరసగా వన్ టూ వన్ సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలోనే ఒక్కొక్క ఎమ్మెల్యేను పిలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వారితో మాట్లాడేందుకు సిద్ధం చేయాలని పార్టీ నేతలకు ఆదేశించినట్లు తెలిసింది. 37 మంది పనితీరు బాగాలేదంటే చిన్న విషయం కాదు. చిన్న అంకె కూడా కాదు. వారి వల్ల భవిష్యత్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటుపై పడే అవకాశం కూడా ఉందని భావించిన చంద్రబాబు నాయుడు ఇది ఫైనల్ కాల్ అని, అప్పటికీ వారు పనితీరు మార్చుకోకపోతే, వచ్చే ఎన్నికల్లో వారిని తప్పించి మరొకరిని అభ్యర్థిగా ఎంపిక చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అందుకే చివరి హెచ్చరికలతోనైనా వారు తమ వ్యాపారాలను, ఇతర వ్యవహారాలను పక్కన పెట్టి నియోజకవర్గాల్లోనే ఉండి ప్రజా సేవ చేయాలని చంద్రబాబు గట్టిగా క్లాస్ పీకుతారంటున్నారు. అప్పటికైనా మారతారా? లేదా? అన్నది చూడాలి

### మంత్రులకు క్లాస్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి మంత్రుల పనీతీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈరోజు జరిగిన హెచ్‌ఓడీల సమావేశంలో మంత్రుల పనితీరును ఆయన తప్పుపట్టారు. మరోసారి మంత్రులపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది. మంత్రుల పనితీరులో ఎలాంటి మార్పు రాలేదని చంద్రబాబు అన్నారుచాలా మందికి తమ శాఖల్లో ఏం జరుగుతుందో తెలియడంలేదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తేవడం, వినియోగించడంలో విఫలమయ్యారంటూ అసహనం వ్యక్తం చేశారు. మంత్రులు ఒక్కరోజు ఢిల్లీకి వెళ్లడంలో నష్టం లేదన్న చంద్రబాబుర ఇకనైనా మంత్రులు పనితీరు మార్చుకోవాలని, ఫైళ్ల క్లియరెన్స్ లోనూ వేగంగా స్పందించాలని చంద్రబాబు ఆదేశించా

# సంక్రాంతి తర్వాత జిల్లాల యాత్రలు



**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కొత్త ఏడాది నుంచి యాక్టివ్ అయ్యేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఆయన జనవరి నెల సంక్రాంతి తర్వాత జిల్లాల యాత్రలు చేయాలని నిర్ణయించుకున్నారట. ఇక బెంగళూరుకు బైబై చెప్పి 2026 నుంచి ఇక విజయవాడలోని తాడేపల్లి నివాసంలో ఉండేందుకు ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది. సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటన చేపట్టాలని తొలుత ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి రోజుకు రెండు రోజుల పాటు జిల్లాల్లో పర్యటించాలని జగన్ ప్లాన్ చేసుకున్నారని సమాచారం. దీనివల్ల జిల్లా నేతలతో పాటు పార్టీ క్యాడర్ కూడా ఇక యాక్టివ్ అయ్యే అవకాశముందని భావించి తొలుత జిల్లాల టూర్ ను దాదాపు ఆరు నెలల పాటు విడతల వారీగా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. జగన్ జిల్లాల పర్యటనల్లో ప్రజా సమస్యలపై స్పందించడంతో పాటు అక్కడ నియోజకవర్గానికి చెందిన నేతలతో పాటు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కూడా పాల్గొనేలా రోడ్ మ్యాప్ రెడీ చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా కార్యకర్తల సమాశాన్ని ఒకరోజంతా కొనసాగించాలని నిర్ణయించారని తెలిసింది. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడమే కాకుండా వారితో ఒకరోజు గడిపి తాను ఉన్నానన్న ధైర్యాన్ని నింపాలన్న ప్రయత్నంలో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎన్నికలకు ఇంకా మూడేళ్లు మాత్రమే సమయం ఉన్నప్పటికీ ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందున ఈలోపు జిల్లాల పర్యటనలు చేసి క్యాడర్ ను ఉత్తేజ పర్చాలని జగన్ భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంలో జగన్ ఇక కార్యకర్తలకు, నేతలకు అందుబాటులో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారని, ఈ మేరకు ఇప్పటికే నియోజకవవర్గాల నేతలకు కూడా సమాచారం అందించారని తెలిసింది. ఇప్పటికే నియోజకవర్గాల ఇన్ ఛార్జులను మార్చిన జగన్ త్వరలోనే అన్ని నియోజకవర్గాలకు పూర్తి స్థాయి నియామకాలు చేపట్టడమే కాకుండా బూత్ లెవెల్ కమిటీల ఏర్పాటు ఎంత వరకూ వచ్చిందన్న దానిపై కూడా ఫోకస్ పెట్టనున్నట్లు తెలిసింది. కొత్త ఏడాది నుంచి జగన్ నయా ప్లాన్ తో జనం ముందుకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారు. అన్ని వర్గాలను కలుపుకుని వెళ్లేలా జగన్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ కేసులకు భయపడి బయటకు రాని నేతలు కూడా ఇక బయటకు వస్తారని పార్టీ నాయకత్వం భావిస్తుంది. రాకపోతే ప్రత్యామ్నాయ నేతలను నియమించడానికి తగిన సమయం కూడా తమకు ఉంటుందని అంటున్నారు.

## ఏపీలో హస్త కళలకు మరింత ప్రోత్సాహం

-మొదటిపేజీ తరువాయి

ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ హస్త కళల వారోత్సవాలు (డిసెంబర్ 8%-%14) సందర్భంగా భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ 2023, 2024కు సంవత్సరాలకు సంబంధించి అవార్డులు ప్రకటించిందన్నారు. ఏపీకి 2023 సంవత్సరానికి రెండు అవార్డులు, 2024 సంవత్సరానికి ఒక అవార్డుతో పాటు రెండు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు లభించాయన్నారు. 2023కు సంబంధించి, మహిళల విభాగంలో శ్రీ కృష్ణ చరిత తోలు బొమ్మల తయారీలో డి.శివమ్మకు శిల్ప గురు అవార్డు లభించిందన్నారు. కలంకారి హ్యాండ్ పెయింటింగ్‌లో విజయలక్ష్మికి జాతీయ హస్తకళ అవార్డు వరించిందన్నారు. 2024కు సంబంధించి ఏటికొప్పాక బొమ్మల తయారీలో గోర్సా సంతోష్ కు జాతీయ అవార్డు, తోలు బొమ్మల తయారీలో కందాయ్ అంజన్నప్పకు, క్రాఫ్ట్ లో తోలుబొమ్మల తయారీ విభాగంలో ఖండే హరనాథ్ కు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు వరించాయన్నారు. అవార్డు గ్రహీతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారన్నారు. రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితంగానే అవార్డులు వరించాయన్నారు. కళాకారుల సంక్షేమంతో పాటు హస్తకళా రంగాన్ని కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రోత్సహిస్తోందన్నారు. కళాకారులకు శిక్షణతో పాటు ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోందన్నారు. హస్త కళాకారులకు ఆర్థిక భరోసాతో కూడిన గౌరవ ప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. హస్త కళల రంగానికి విశేష ప్రోత్సాహమందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. అవార్డులు అందుకున్న కళాకారులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. జాతీయ అవార్డులు అందిన స్ఫూర్తితో హస్త కళలకు మరింత ప్రాచుర్యం కల్పించేలా కృషి చేస్తామన్నారు.

### 13న అవార్డు గ్రహీతలకు సన్మానం

అవార్డు గ్రహీతలకు ఈ నెల 13న శ్రీకాళహస్తిలో సన్మానించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా ఈ సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇదే కార్యక్రమంలో వంద మంది హస్త కళాకారులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల విలువ చేసే టూల్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు ఆ ప్రకటనలో మంత్రి సవిత వెల్లడించారు.

## రాజధాని అమరావతిలో కీలక ప్రాజెక్టులు

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు పండితులు %-% 227 మంది, హిందీ పండితులు %-% 91 మంది మరియు శారీరక విద్యా ఉపాధ్యాయులు %-% 99 మందిని, స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రానికి వచ్చే ఈ పెట్టుబడుల వలన స్థానిక యువతకు ఉద్యోగాలు, రైతులకు ప్రాసెసింగ్ విలువ పెంపు, సౌర శక్తి మరియు బయోఫ్యూయెల్స్ వంటి గ్రీన్ టెక్నాలజీల ప్రోత్సాహం, జిల్లాల్లో పరిశ్రమల వికేంద్రీకరణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటం కంప్యూటింగ్, ఎలక్ట్రానిక్స్ తయారీ మరియు ఐటి రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర క్యాబినెట్ 11 కీలక ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి మొత్తం రూ.1,421.2 కోట్ల పెట్టుబడితో, 3,057 ప్రత్యక్ష ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ప్రాజెక్టులను త్వరితగతిన నెలకొల్పేందుకు ప్రభుత్వం షరతులతో కూడిన రాయితీలను కల్పించేందుకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది.

## పల్లెల్లో రోడ్లకు మహర్దశ.. అది మీ చలువే!

-మొదటిపేజీ తరువాయి

రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్ ఉన్నారు. మొదటి విడతగా పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణలకు నిధులు మంజూరు చేస్తూ ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. 157 నియోజకవర్గాల్లో 1299 రోడ్ల పటిష్టత చేపట్టనున్న పంచాయతీ రాజ్ శాఖ. రూ. 2123 కోట్ల మేర సాస్కీ నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ.

26 జిల్లాల పరిధిలోని 157 నియోజకవర్గాల్లోని 4007 కిలో మీటర్ల మేర రోడ్లను పటిష్టపరిచేలా మొదటి విడతలో కార్యాచరణ చేశారు.

## విశాఖ మరో గ్రేటర్ పరిధి



**విశాఖపట్టణం :** విశాఖ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. జగన్ సర్కార్ విశాఖను పాలన రాజధానిగా ప్రకటించింది. కానీ ఎటువంటి అభివృద్ధి చేయలేదు. రుషికొండపై భవనాలు నిర్మించింది. కానీ అవి ఎందుకు నిర్మించిందో మాత్రం చెప్పలేదు. కూటమి ప్రభుత్వం అలా కాదు. విశాఖ నగరానికి పెద్ద ఎత్తున ఐటీ పరిశ్రమలను తెస్తోంది. మిగతా ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. అనుబంధ పరిశ్రమలు సైతం పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ నగరాన్ని మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ తరహాలో బల్దియా చేయాలనుకుంటోంది. తాజాగా వివిధ నియోజకవర్గాల్లో ఉన్న 70 పంచాయితీలను మహా విశాఖ నగరపాలక సంస్థలు విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకుంది. విశాఖ నగర ప్రస్థానం చూస్తే మాత్రం క్రమేపి ఎదుగుతూ వస్తోంది. అయితే వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టిపెట్టారు విశాఖపట్నం పై.. అయితే అది అభివృద్ధి పరంగా రాజకీయంగా తన ముద్ర చాటుకునేందుకు విశాఖను వేదికగా చేసుకున్నారు. ఎప్పుడు హడావిడితో నడిచేది వైసిపి హయాంలో విశాఖ నగరంలో. ప్రాంతీయ సమన్వయకర్తలతో పాటు వైసీపీ నేతల తాకిడి అధికంగా ఉండేది. దీంతో నగరవాసులు ఒక రకమైన ఆందోళన కనిపించేది. ఆ హడావిడి కి తగ్గట్టు ఎటువంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు.. పైగా కొంతమంది వైసీపీ నేతలపై పెద్ద ఎత్తున భూకబ్జా ఆరోపణలు వచ్చాయి. ఆంధ్ర యూనివర్సిటీ భూముల్లో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ అప్పట్లో జరిగింది. ఈ పరిణామాల క్రమంలో విశాఖ ప్రజలు చాలా ఆందోళనకు గురయ్యారు. అభివృద్ధి జరగకపోగా నగరంలో ఈ గందరగోళ పరిస్థితులు ఏమిటి అని ఎక్కువమంది ప్రశ్నించారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రజల్లో ఉన్న ఆందోళన కారణం. దానిని గుర్తించింది కూటమి ప్రభుత్వం. ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా విశాఖను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం విశాఖలో ఉన్న ప్రాంతాలన్నింటినీ గ్రేటర్ పరిధిలోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఇటు భీమిలి, అటు గాజువాక, పెందుర్తి పరిధిలో ఉన్న అన్ని పంచాయితీలు గ్రేటర్లో విలీనం కానున్నాయి. ఇటీవల పంచాయతీలు చేర్పుల మార్పులకు సంబంధించి ప్రభుత్వం ఉన్న నిషేధాన్ని తొలగించింది. దీంతో టీడీపీ ఎమ్మెల్యేలు ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఇచ్చారు. పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ముందే ఈ 70 పంచాయితీలు గ్రేటర్ పరిధిలోకి రానున్నాయి. అయితే పరిస్థితి చూస్తుంటే మున్ముందు అటు విజయనగరం, ఇటు అనకాపల్లి పరిధిలో సైతం చాలా ప్రాంతాలు విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చి పరిస్థితి అయితే ఉంది. అదే జరిగితే గ్రేటర్ విశాఖ మరో బల్దియా కావడం ఖాయం.

## కుప్పంలో ఎల్ఈడి బల్బుల పంపిన కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:** ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతి గ్రామంలోనూ ఎల్ఈడి వెలుగులు అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో కుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం కుప్పం మండలం ప్రజలకు ఎల్ఈడి బల్బులను పంపిణీ చేయడం జరిగింది. ఈ బల్బుల ద్వారా విద్యుత్ ఆదా చేయడంతో పాటు ప్రతి గ్రామంలోనూ విధి వెలుగు ప్రచారిచడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ కడా అడ్వైజర్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, కడా అడ్వైజర్ నెంబర్ రాజ్ కుమార్, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, రూరల్ పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, రెస్కో చైర్మన్ ప్రతాప్, రెస్కో డైరెక్టర్ మురళి, క్లస్టర్ శ్రీనివాసులు, క్లస్టర్ హైదర్ అలీ, మొదలియార్ డైరెక్టర్ మనీ,మాజీ క్లస్టర్ మహేంద్ర బాబు, కంగుంది సర్పంచ్ ధనశేఖర్, నడుమూరు సర్పంచ్ జెకే సంతోష్, కోక్లస్టర్ వేడి నియోజకవర్గ ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలాజీ, కుప్పం మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, వెండుగంపల్లి రమేష్ కుప్పం మండల సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు, నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్పం 11వ క్లస్టర్‌లో రక్త పరీక్షా శిబిరం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:**
ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సహకారంతో భవిత స్వచ్ఛంద ఆరోగ్య సంస్థ నిర్వహిస్తున్న రక్త పరీక్షా శిబిరాలు కొనసాగుతున్నాయి. గురువారం కుప్పం పట్టణం 11వ క్లస్టర్‌కు చెందిన దలవాయి కొత్తపల్లి, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాల్లో రక్త నమూనాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సురేష్ బాబు పర్యవేక్షించారు. శిబిరాన్ని 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ప్రారంభించారు. బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నబి, డీకేపల్లి యూనిట్ ఇన్‌చార్జ్ మణి, సుభాన్ బాబు, కో ఇన్‌చార్జ్ వేలు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఇర్ఫాన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, స్థానిక టిడిపి అధ్యక్షుడు సాయి, డీకేపల్లి మాజీ ఉపసర్పంచ్ టి.కె. సోమశేఖర్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రవి, నాయకుడు ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు. సచివాలయ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో శిబిరం విజయవంతంగా నిర్వహించారు.

# ఆర్బీఐ సేవింగ్స్ బాండ్లు.. బ్యాంక్ డిపాజిట్లకు మించి వడ్డీ




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిసెంబర్ 5న రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ప్రస్తుతం వడ్డీ రేటు 5.25 శాతంగా ఉంది. ఈ ఏడాదిలోనే ఇప్పటి వరకు 4 సార్లు రెపో రేట్లు తగ్గించగా.. 6.50 శాతం నుంచి ప్రస్తుత స్థాయికి చేరింది. ఇదే క్రమంలో బ్యాంకులు లోన్ వడ్డీ రేట్లను తగ్గిస్తుండగా.. తమపై భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో ఎఫ్‌డీలపై ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు ఉండేవి. ఆర్బీఐ రెపో రేటు కోతతో అంతే మేర తగ్గుతూ వచ్చాయి. తాజా రేట్ల కోతతో.. బ్యాంకులు డిపాజిట్ రేట్లను ఇంకా తగ్గిస్తాయి. ఇవి ఆల్ టైమ్ కనిష్టాలకు పడిపోయే ప్రమాదం ఉంది. ఈ క్రమంలోనే ఎఫ్‌డీలకు ప్రత్యామ్నాయంగా రిస్క్ లేని పెట్టుబడుల కోసం జనం చూస్తున్నారు. ప్రస్తుతం చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు గరిష్టంగా 7.50 శాతం వరకే ఉన్నాయి. కొన్ని స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులే కాస్త ఎక్కువ అందిస్తున్నాయని చెప్పొచ్చు. ఇక్కడ దీనికి ప్రత్యామ్నాయంగా రిస్క్ లేని పెట్టుబడి పథకం.. ప్రభుత్వ హామీతో గ్యారెంటీ రిటర్న్స్ అందించే స్కీమ్ ఒకటి ఉంది. అదే ఆర్బీఐ ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్. ఈ స్కీమ్ విషయానికి వస్తే ఆర్బీఐ అందించే సురక్షితమైన పథకం. ఇక్కడ వడ్డీ రేటు ప్రస్తుతం 8.05 శాతంగా ఉంది. ఈ వడ్డీ రేటు పోస్టాఫీస్ పొదుపు పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌కు లింక్ అయి ఉంటుంది. ఆ స్కీమ్ వడ్డీ రేటుపై అదనంగా 0.35 శాతం వడ్డీ వస్తుంది. చీూజ వడ్డీ రేటు ప్రస్తుతం 7.70 శాతంగా ఉండగా.. ఆర్బీఐ బాండ్లలో 7.70౦0.35= 8.05 శాతం వడ్డీ వస్తుందన్నమాట. ఆర్బీఐ ఈ బాండ్ వడ్డీ రేట్లను ప్రతి 6 నెలలకు ఓసారి సవరిస్తుంది. జనవరి 1, జులై 1 న కొత్త రేట్లను ప్రకటిస్తుంది. అప్పుడు కూడా చీూజ వడ్డీ రేట్లపైనే ఆధారపడి ఉంటుంది. ఈ బాండ్ల కాల పరిమితి 7 సంవత్సరాలుగా ఉంది. కనీసం రూ. 1000 తో చేరొచ్చు. గరిష్ట పరిమితి లేదు. ఎంతైనా పెట్టుబడి పెట్టొచ్చు. వడ్డీ ప్రతి 6 నెలలకు ఓసారి జమవుతుంది. ఇక్కడ రాబడి పన్ను పరిమితులకు లోబడి ఉంటుంది. ప్రభుత్వ మద్దతు ఉంటుంది కాబట్టి.. ఎలాంటి రిస్క్ ఉండదు. నిర్దిష్ట వడ్డీ రేటు ప్రకారం కచ్చితమైన ఆదాయం పొందొచ్చు. భారత నివాసితులు ఎవరైనా ఇన్వెస్ట్ చేయొచ్చు. మైనర్ పేరిట గార్డియెన్ ఖాతా తెరవొచ్చు. ఎన్ఆర్ఐలకు అవకాశం లేదు. అయితే ఏడేళ్ల పాటు డబ్బులు వద్దనుకున్న వారికే ఈ స్కీమ్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. కాల పరిమితి లోపు తీసుకునేందుకు వీలుండదు. సీనియర్ సిటిజెన్లకు షరతులకు లోబడి.. కొంత పెనాల్టీతో ముందుగా తీసుకునేందుకు వీలుంటుంది. ఇక్కడ కూడా నాలుగేళ్ల తర్వాతే అవకాశం ఉంటుంది. ఆర్బీఐ గుర్తింపు పొందిన బ్యాంకుల్లో ఈ బాండ్లను కొనుగోలు చేయొచ్చు. ఆధార్, పాన్ కార్డ్, అడ్రస్ ప్రూఫ్ కేవైసీ కోసం కావాలి. ఇంకా ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్ పోర్టల్, బ్యాంక్ వెబ్‌సైట్ల ద్వారా కూడా ఆన్‌లైన్ ద్వారా ఇందులో చేరేందుకు అవకాశం ఉంది.

## ఆరి మాని గంగమ్మ గుడి వేలం ద్వారా 2,92,500

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, డిసెంబర్ 11:**
ఆరిమాని గంగమ్మ గుడి వద్ద జనవరి ఒకటవ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు ఒక సంవత్సరం కాలానికి తాత్కాలిక అంగళ్లు తలనీలాలు, గేటు వంటివి వేలం వేయాగ.. వేలం ద్వారా రెండు లక్షల 92,500 ఆదాయం వచ్చిందని ఈవో వెంకట రాయల్ తెలిపారు. తల నీలాల ద్వారా 60000 రూపాయలు, తాత్కాలిక అంగ్ల ద్వారా లక్ష 12 వేల 300 రూపాయలు గేటు ద్వారా 60 వేల రెండు వందల రూపాయలు, కొబ్బరి చిప్పలు ద్వారా 20000 రూపాయలు వస్త్రములు ద్వారా 40, 000 రూపాయలు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు హిమా చలపతి రెడ్డి, సిద్దయ్య శెట్టి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్

# మహిళా క్రికెటర్లకు గుడ్‌న్యూస్.. మ్యాచ్ ఫీజులు పెంచేస్తున్న బీసీసీఐ!

ఇటీవల కాలంలో మహిళల క్రికెట్ అభివృద్ధికి పలు చర్యలు తీసుకుంటున్న భారత క్రికెట్ నియంత్రణ మండలి మరో కీలక నిర్ణయం తీసుకోనుంది. వన్డే ప్రపంచకప్ )ఛాంపియన్‌గా అవతరించిన టీమిండియా క్రికెటర్లకు ప్రోత్సాహకంగా మ్యాచ్ ఫీజులను పెంచనుంది. డిసెంబర్ 22 న జరుగనున్న సమావేశంలో మ్యాచ్ ఫీజుల సవరణ అంశం ప్రధానంగా చర్చకు రానుంది. ఈమధ్యే స్వదేశంలో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు తొలిసారి విశ్వవిజేతగా నిలిచింది. మహిళా క్రికెట్ చరిత్రలో తొలి ఐసీసీ ట్రోఫీతో దేశం గర్వపడేలా చేసింది హర్మన్‌కౌర్ బృందం. దాంతో.. దేశవాళీలో మహిళా క్రికెటర్లకు వేతనాలు పెంచాలనే నిర్ణయానికొచ్చింది బీసీసీఐ. ప్రస్తుతం డొమెస్టిక్ మ్యాచ్‌లకు చెల్లిస్తున్న మ్యాచ్ ఫీజుల సవరణపై డిసెంబర్ 22 న వర్చువల్‌గా జరిగే సమావేశంలో బీసీసీఐ ప్రతినిధులు చర్చించనున్నారు.ఇదే మీటింగ్‌లో భారత పురుషుల జట్టు ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్ట్ (%జవత్‌త్ఝశ్రీ జశీత్‌త్ఝష్‌%) అంశం కూడా తెరపైకి రానుంది. టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ (%ఎఱతీష్‌ ఖశీష్ట్రశ్రీఱ%), రోహిత్ శర్మ (%=శీష్ట్రఱ‌ు వాష్ఘుతీఝ%) గ్రేడ్ మారే అవకాశముంది. ప్రస్తుతం ఏ ప్లస్ విభాగంలో ఉన్న వీరిని ఏకు మారుస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అంపైర్లు, మ్యాచ్ రిఫరీల జీతాల పెంపుపై కూడా బీసీసీఐ పెద్దలు నిర్ణయం తీసుకోనున్నారు. అయితే.. పురుషులతో పోల్చితో మహిళా క్రికెటర్లకు దేశవాళీ ఫీజులు తక్కువే ఉండే అవకాశముంది.



1. బీసీసీఐ సమావేశం 30వ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడం.
2. మహిళా క్రికెటర్లకు దేశవాళీలో మ్యాచ్ ఫీజుల సవరణ.
3. బీసీసీఐ డిజిటల్ ఆస్తులు (వెబ్‌సైట్, డొమైన్స్, యాప్స్, సోషల్‌మీడియా ఖాతాలు) వంటివి అప్డేట్ చేయడం.
4. అంపైర్లు, రిఫరీల మ్యాచ్ ఫీజుల్లో సవరణ.
5. క్రికెటర్ల వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్ పునరుద్ధరణ.
6. బీసీసీఐ అధ్యక్షుడు ఒకవేళ ఏదైనా అత్యవసరమైన విషయాన్ని ప్రస్తావిస్తే.. దాన్ని ఎజెండాలో చేర్చే అవకాశముంది.

## విరాట్ కోహ్లీ సంచలన నిర్ణయం!




భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ అభిమానులకు ఎగిరి గంతేసే శుభవార్త. ఇటీవల సౌతాఫ్రికాతో వరుస సెంచరీలతో దుమ్ములేపిన ఈ రన్‌మెషీన్ మరోసారి బ్యాట్ పట్టి మైదానంలో దిగనున్నాడు. అయితే, ఈసారి టీమిండియా తరఫున కాకుండా.. దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లీ ఆడనున్నాడు. ఈ విషయాన్ని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ గురువారం ధ్రువీకరించింది. తాను విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు కోహ్లీ తమకు స్వయంగా తెలిపాడని పేర్కొంది. ఈ క్రమంలోనే విజయ్ హజారే ట్రోఫీ తాజా సీజన్ ప్రాబబుల్స్‌లో కోహ్లీ పేరును చేర్చింది.

## వరల్డ్‌కప్ మేనియా షురూ.. భారత మ్యాచ్ టికెట్‌తో సూర్య..!




వచ్చే ఏడాది జరుగబోయే పురుషుల టీ20 ప్రపంచకప్ టికెట్లు వచ్చేశాయి. నవంబర్ 25న పూర్తి షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ.. డిసెంబర్ 11న సాయంత్రం 6:45 నుంచి టికెట్లు అమ్మకాలను ప్రారంభించింది. అయితే.. కో-హోస్ట్ అయిన భారత గడ్డపై వరల్డ్ కప్ తొలి టికెట్లను అనుకున్న సమయం కంటే ముందుగానే విడుదల చేశారు. భారత్, దక్షిణాఫ్రికా రెండో టీ20 మ్యాచ్ టాస్ పూర్తయ్యాక మైదానంలోనే ప్రపంచకప్ టికెట్లతో ఇరుజట్ల కెప్టెన్లు ఫొటోలు దిగారు. పొట్టి ప్రపంచకప్ ఆరంభం రోజే భారత్, యూఎస్ఏతో తలపడనుంది. సో.. ఈ మ్యాచ్ టికెట్‌ను కామెంటేటర్ రవి శాస్త్రి, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కలిసి విడుదల చేశారు. ఇద్దరూ నవ్వులు చిందిస్తూ ఆ టికెట్‌తో ఫొటో దిగారు. సఫారీ లెజెండ్ డేల్ స్టెయిన్, మర్క్‌రమ్ సైతం తమ జట్టు తొలి పోరు టికెట్‌తో మురిసిపోయారు. దక్షిణాఫ్రికా, కెనడా మ్యాచ్ టికెట్‌తో వీరిద్దరూ కెమెరాకు పోజిచ్చారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పొట్టి ప్రపంచకప్ ఫిబ్రవరి 7 టోర్నీ ప్రారంభం కానుంది. ఇరుదేశాల్లోని ఎనిమిది నగారాల్లో ఈ మెగా టోర్నీ మ్యాచ్‌లు జరుగనున్నాయి. టీ20 వరల్డ్‌కప్ టికెట్ల కోసం సైట్‌లోకి వెళ్లాలి. ఈ సైట్ అడ్రస్‌పై క్లిక్ చేస్తే నేరుగా 'బుక్‌మైషో' ఓపెన్ అవుతుంది. అందులో ఈ బిగ్ ఈవెంట్ టికెట్లను కొనుక్కోవచ్చు. రూ.100 నుంచి మ్యాచ్ టికెట్ ధర షురూ కానున్నందున భారీగా అమ్ముడుపోతాయని ఐసీసీ భావిస్తోంది. అర్హత సాధించిన 20 జట్లను గ్రూప్‌లుగా విభించింది ఐసీసీ. ఒక్కదాంట్లో ఐదు చొప్పున నాలుగు గ్రూప్‌లను చేసింది. ఆతిథ్య దేశమైన టీమిండియా గ్రూప్‌లో పాకిస్థాన్ మాత్రమే పెద్ద జట్టు. కానీ, శ్రీలంక గ్రూప్‌లో ఆస్ట్రేలియా ఉండడంతో ఆ జట్టుకు కఠిన సవాల్ ఎదురవ్వనుంది. ఇక గ్రూప్ 3లో ఇంగ్లండ్, వెస్టిండీస్.. గ్రూప్ 4లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వంటి టెస్టు క్రికెట్ ఆడే జట్లు ఉన్నాయి.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143